# ప్రకటన

రచన :
శ్రీ బత్తుల వి. దుర్గాప్రసాదరావు,

తల్లిదండ్రులతో కలిసి వచ్చాడు అబ్బాయి — పెళ్ళి చూపులకు —

చూపులు ముగిశాయి.

పిమ్మట, పావుగంట తర్వాత —

అబ్బాయి తల్లిదండ్రులు, అమ్మాయి తల్లిదండ్రులతో చర్చలు సాగిస్తున్నారు; గదిలో.

అబ్బాయి, అమ్మాయి హాలులోనే వుండిపోయారు.

అబ్బాయి చేతిలో ఏదో వారపత్రిక వుంది. కానీ చూపులు మాత్రం అమ్మాయి మీదే వున్నాయి.

అమ్మాయి చూపులు మాత్రం నేలమీద వున్నాయి.

'కుటుంబ నియంత్రణపై నీ అభిప్రాయం?' సడన్‌గా అడిగాడు అబ్బాయి.

అమ్మాయి ఆగి, చెప్పింది: 'ప్రత్యేక అభిప్రాయం అంటూ ఏమీ లేదు'.

'పోనీ, నాతో ఏకీభవించగలవేమో; నేను ఆడ, మగ చూడను; ఇద్దరైతే చాలన్నది నా అభిప్రాయం, ఆలోచించు మరి',

అంతలోనే అబ్బాయికి పిలుపు వచ్చింది, తన తల్లిదండ్రుల నుంచి.

అబ్బాయి లేచిపోయాడు.

'వెళ్ళిన వెంటనే ఉత్తరం రాస్తాను' చెప్పాడు అబ్బాయి తండ్రి, అమ్మాయి తండ్రితో.

◆ ◆ ◆

'మీ సంబంధం విడిచి పెట్టుకుంటున్నాం. కారణాలు ఏమైన 'అప్రస్తుతం' అని మా భావం. గ్రహించగలరు' - అని వ్రాసివున్న ఆ ఉత్తరాన్ని ముక్కలు-ముక్కలు చేసేసి, కాలువలో పడేశాడు ఆ అమ్మాయి తండ్రి.

ఆయన ఇంతవరకు చించేసి, పారేసిన ఉత్తరాల సంఖ్య, ఆ ఉత్తరంతో 29కి పెరిగింది.

పిమ్మట చాలా సేపు ఆలోచనలతో కాలం గడిపి, చివరికి ఓ ఆలోచన ముసుగు వేసుకొని, ఓ దిన పత్రికా కార్యాలయం వైపు నడిచాడు ఆ అమ్మాయి తండ్రి - ఓ ప్రకటన ఇవ్వడానికి!

◆ ◆ ◆

ఆ ప్రకటన —

'మనవి'తో మొదలై, సదరు పేరు, ఊరు, ఉద్యోగం, వయస్సు, పొడవు, రంగుతో పాటు, తల్లిదండ్రుల వివరాలతో సాగి, ఇలా ముగుస్తోంది.

'... సదరు ఇరవై వేలు, స్కూటర్, టూ-ఇన్-వన్ టేపు రికార్డరు, వాచీ, ఫ్యాన్, డబుల్ కాట్, సోఫా, బీరువా, నాలుగు కుర్చీలు, టీపాయ్, టేబిల్, సరిపడే వంటింటి సామాగ్రి, డైనింగ్ టేబిల్ సెట్, మరియు చిరుకోరికలు సమర్పిస్తే అదికూడా సదరు అబ్బాయిని ఎంతకైనా అమ్మేయడానికి అతని తల్లిదండ్రులు సిద్ధంగా వుంటే వెంటనే ఈ దిగువ చిరునామాకు వ్రాయండి.

ఇట్లు,
ఓ ఆడపిల్లల తండ్రి,
C/o. 'అత్యాశా పత్రిక'
హైదరాబాద్.




## " సంఘర్షణ "

నిత్య జీవితములో జరిగే సంఘర్షణలను ఆధారంగా చేసుకుని 'సంఘర్షణ' అనే చిత్రాన్ని ప్రముఖ నిర్మాత శ్రీ డి. రామానాయుడు నిర్మించుతున్నారు. చిరంజీవి కథానాయకుడుగా నటిస్తున్న యీ చిత్రం మొదటి షెడ్యూల్ పూర్తయింది. మూడు పాటలు రికార్డింగ్ జరిగింది. యువతరం నటుడు చిరంజీవి మొదటి సారిగా సురేష్ సంస్థ నిర్మించే చిత్రంలో నటించుచున్నాడు. శివకృష్ణ యీ చిత్రంలో మరొక పాత్రను పోషించు తున్నాడు. మిస్ ఆంధ్రప్రదేశ్ గా యీ ఏడాది ఎన్నికయిన కుమారి సరళ ఈ చిత్రంలో ముఖ్య పాత్రంలో ఒకదాన్ని పోషించుతుంది. సురేష్ సంస్థలో కె. బాపయ్య వద్ద పెక్కు చిత్రాలకు సహకార దర్శకుడుగా పనిచేసిన అభ్యుదయ భావాలుగల బి. మురళీమోహనరావు యీ చిత్రానికి దర్శకత్వం వహించుతారు. ఇంకా నూతన్ ప్రసాద్, గుమ్మడి, రావుగోపాలరావు, ప్రభాకరరెడ్డి, అల్లురామలింగయ్య, విజయశాంతి, నళిని, అన్నపూర్ణ, కాకినాడ శ్యామల, తదితరులు ఈ చిత్రంలో నటించు తున్నారు.

కథ: గుహనాదన్ ; మాటలు: పరుచూరి; పాటలు: వేటూరి సుందరరామమూర్తి ; సంగీతం: చక్రవర్తి ; ఛాయ: లోక్ సింగ్.

ర ర ర

## " శ్రీ శరత్ ఆర్ట్సు "

ఎ. ఎస్. ఆర్. హీరోగా కొమ్మినేని శేషగిరిరావు దర్శకత్వంలో ఫిలిమ్ జర్నలిస్టు టి. ఆర్. శ్రీనివాస్, పి. హెచ్. రామారావు నిర్మించే 'దొంగ కృష్ణుడు' చిత్రంలో సుజాత, శరత్ బాబు, రంగనాథ్, జగ్గయ్య, రావుగోపాలరావు, నాగేష్, సుమలత, పండరీబాయి, మమత నటిస్తారు. కథ: భీశెట్టి లక్ష్మణరావు.

మాటలు – ఆత్రేయ ; గీతాలు – సి. నారాయణ రెడ్డి, వేటూరి ; సంగీతం – చక్రవర్తి ; ఛాయ – నవకాంత్ ; శిల్పం – భాస్కరరాజు ; కూర్పు – రవి ; నృత్యాలు – సలీమ్ ; సహకార దర్శకత్వం – దిలీప్ ; నిర్వహణ – వర సింహారావు. ఈ నెల 18న షూటింగు ప్రారంభవుతుంది.

* * *

## " భామా రుక్మిణి "

'డార్లింగ్ ... డార్లింగ్ ... డార్లింగ్ ...' చిత్రం ద్వారా తెలుగు తెరకు తొలిసారిగా పరిచయం కాబడిన కథానాయకుడు భాగ్యరాజా, ఈయన తమిళరంగంలో ప్రఖ్యాతి గాంచిన నటుడు, దర్శకుడు, రచయిత. యీయన నటించి దర్శకత్వం వహించిన అన్ని చిత్రాలు సూపర్ హిట్ అయ్యాయి. తొట్టతొలుత భాగ్యరాజా సారధి స్టూడియోస్ వారు నిర్మించిన రాధా కళ్యాణం, పెళ్ళిచూపులు చిత్రాలకు కథను అందించారు. విజయ వంతంగా నడుకబడిన సత్యభామ చిత్రానికి కూడా ఈయనే కథను సమకూర్చాడు. 'డార్లింగ్ ... డార్లింగ్ డార్లింగ్' చిత్రం తెలుగునాట విజయభేరి మ్రోగిస్తున్న విజయం మనకు తెలిసిందే కాగా భాగ్యరాజా కథ, స్క్రీన్ ప్లే, సమకూర్చి నటించిన వినూత్న పూర్తి హాస్య రస వర్ణచిత్రం " భామా – రుక్మిణి " అతి త్వరలో రానున్నది.

ఈ చిత్రానికి మాటలు : వసంతకుమార్, పాటలు : వేటూరి, సంగీతం : యం. యస్. విశ్వనాథన్, కూర్పు :

---

ఆ ప్రకటన వెలువడిన మర్నాడు –

పదకు అబ్బాయి, ఆ ఆడపిల్ల తండ్రిలో, ఆవేశంతో వూగిపోతూ అన్నమాటలివి–

'నేను, నా తల్లిదండ్రులను వదులుకొని వస్తున్నాను. నాకు తెలియదు, నన్ను అమ్మేయ డానికి మావాళ్ళు ప్రయత్నిస్తున్నారని, నిజం, నామాటలు నమ్మండి. అమ్ముడుపోడానికి నేను సిద్ధంగా లేను. నాకు ఉద్యోగం వుంది. నా భార్యను నేను పోషించుకోగలను...దయచేసి నన్ను ఉచితంగా స్వీకరించండి...'

దిన పత్రిక ప్రకటన ఫలించింది. అబ్బాయి తన తల్లితండ్రులకు బాగా పాఠం నేర్పాడు.